గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

- కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్13 : ఈనెల 17, 18తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బం దీగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి బుధవారం వీసీ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. స్ట్రాంగ్ గది ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను సంబంధిత పరీక్షా కేంద్ర సీఎస్‌తో సమన్వయం చేసుకొని ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు వసతి ఏర్పాటు చేయాలన్నారు. సీఎస్ తప్పా మరెవ్వరికి పరీక్షా కేంద్రంలోని మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేవని సామగ్రి తనిఖీలు చేపట్టాలని సూచించారు. పరీక్ష విధులు నిర్వర్తించే సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 8,570 మంది అభ్యర్థులు 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. పరీక్షల విజయవంతానికి కమిషన్ ఆదేశాలు సూచనల ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు హాజరు కావాలని నిమిషం ఆలస్య మైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు ఖచ్చితంగా తీసుకొని రావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, రీజినల్ కోఆర్డినేటర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే, రైతులను విడుదల చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య

అయిజ, నవంబర్ 13: కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో జరిగిన ఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తోపాటు రైతులపై ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం అయిజ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫార్మాసిటీ కోసం ప్రభుత్వం రైతుల నుంచి భూములను లాక్కు నేందుకు రైతులు ఒప్పుకోవడంలేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం మంచిదికాదన్నారు. చేతనైతే రైతులకు మేలు చేయాలని, కీడు చేయరాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువులకు రైతుల భూములను కట్టబెట్టేందుకు మొగ్గుచూపడం జరుగుతుందన్నారు. లగచర్ల రైతులను రాత్రుల్లో ఇండ్లలోకి ప్రవేశించి అరెస్టు చేయడం సమంజసంకాదన్నారు. పచ్చని పొలాల్లో ఫార్మాసిటీ ఏర్పాటుతో చిచ్చుపెడుతుందన్నారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు అక్రమంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే, రైతులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివకుమార్, బీఆర్ఎస్వీ మండల, పట్టణ నాయకులు మత్తాలి, వీరేశ్, కుర్వ వీరేశ్, మైబు, సుభాన్ పాల్గొన్నారు.

స్వరాష్ట్ర కాంక్షను రగిలించిన ప్రజాకవి కాళోజీ

అయిజ, నవంబర్ 13: తెలంగాణ భాష, యాసతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చింది ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని బీఆర్ఎస్వీ నాయకుడు కుర్వ పల్లయ్య అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కాళోజీ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివకుమార్, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మత్తాలి, టౌన్ అధ్యక్షుడు వీరేశ్, మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, ఉపాధ్యక్షుడు మైబు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 13: రైతులు పండించిన వేరు శగ పంటకు ప్రభుత్వం మద్దతు ధరను కల్పించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వనపర్తి పట్టణ రమేశ్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డును బీఆర్ఎస్ నాయకులు బుధవారం సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. గతంలో పల్లికి క్వింటాకు రూ.7వేల పైబడి ఉండేదని, ప్రస్తుతం రూ.5,300కే కొంటున్నారని, విత్తనాలు కొనే సమయంలో రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు అమ్ముతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. వరి మద్దతు ధర రూ.2,800 ఉండగా రూ.2,057కే కొనుగోలు చేస్తున్నారని సరైన మద్దతు ధర కల్పించక పోతే మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, మాణిక్యం, పరం జ్యోతి, నాగన్నయాదవ్, గులాంఖాదర్, చిట్యాల రాము, మాధవరెడ్డి ఉన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

వనపర్తి టౌన్, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి, కాళోజీ నారాయణరావు వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచారి, వ్యాఖ్యత నాయకంటి నర్సింహాశర్మ, బాలేమియా, వెంకటస్వామి, బండలయ్య, వెంకటయ్య, చినరాములు, వెంక టేశ్వరశెట్టి ఉన్నారు.

విద్యార్థులను సన్నద్ధం చేయాలి

పాన్‌గల్, నవంబర్13: నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎంఈవో శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని దొండా యిపల్లి, కొత్తపేట, దావా జీపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఎంఈవో సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు డిసెంబర్4న జరిగే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

ఖిల్లాఘణపురం, నవంబర్ 13 : మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి పురాతన ఆలయాన్ని పునర్నిర్మించేందుకు బుధవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంచాలకుడు వీఎన్‌వీఎస్ ప్రసాద్

మదనాపురం మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వనపర్తి టౌన్, నవంబర్ 13 : జిల్లాలో రైతులకు మేలు చేయడమే కాకుండా మిల్లర్లు వ్యాపారం చేసుకోవడానికి మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకుడు వీఎన్‌వీఎస్ ప్రసాద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆదర్శ్ సురభి , అదనపు కలెక్టర్ వెంక ట్ేశ్వర్లుతో కలిసి జిల్లాలోని రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మిల్లర్లకు ధాన్యం ఇవ్వడానికి బ్యాంక్ గ్యారెంటీ కోరుతుందని ఇదినాలుగు భాగాలుగా విభజించినట్లు తెలిపారు. గత సీజన్‌లో ధాన్యం బాగా ఇచ్చిన వారి నుంచి 10 శాతం, మిగిలిన వారికి 20, 25 శాతం బ్యాంక్ గ్యారెంటీ అడిగానట్లు తెలిపారు. పూర్తిగా ఇవ్వని మిల్లర్లకు ధాన్యం ఇవ్వడం కుదరదని తెలిపారు. వనపర్తి జిల్లాలో 171 రైస్ మిల్లులు ఉండగా ఇప్పటి వరకు 47 మిల్లులు బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చారని, మిగిలిన మిల్లర్లు చిన్న చిన్న ఫెనాల్టీలు ఉన్నాయో వారు క్లియర్ చేసుకొని బ్యాంకు గ్యారెంటీ ఇస్తే వారికి కూడా ధాన్యం అందజేస్తామని తెలిపారు. రైస్ మిల్లర్లకు రూ.30, 40 మిల్లింగ్ చార్జీలు కూడా పెంచినట్లు తెలిపారు. అందువల్ల మిల్లర్లు తాము తీసుకున్న వడ్లకు బదులుగా ఎఫ్‌సీఐకి ధాన్యం అప్పగించాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేదన్నారు. ఒకవేళ జిల్లా మిల్లర్లు పద్ధతి మార్చుకోకుంటే ఇక్కడి ధాన్యాన్ని ఇతర జిల్లాలకు అవసరమైతే కర్ణాటక మిల్లులకు తరలిస్తామని, తద్వారా ఇక్కడి మిల్లులు మూతపడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. స్పందించిన మిల్లర్లు ఇప్పుడు బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చిన మిల్లులకు ధాన్యం పంపించాలని రేపటి నుంచి మిల్లులో ధాన్యం దించుకుం టామని తెలిపారు. ఎఫ్‌సీ ఐకి అప్పగించాల్సిన పెండింగ్ ధాన్యం కూడా సాధ్యమైనంత త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుం టామని చెప్పారు. ఎఫ్‌సీ ఐకి నాణ్యమైన ధాన్యం అప్పగించాల్సి ఉన్నందున ధాన్యం కూడా నాణ్యత కలిగినది పంపించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన సంచాలకులు ఈరోజు వనపర్తి జిల్లాలో కొన్ని కొనుగోలు కేంద్రాలు పరిశీలించామని అక్కడ ధాన్యం అరబెట్టడానికి యంత్రాలు, ఫ్యాన్లు, టార్పాలిన్, సన్నరకం దొడ్డు రకం కొలిచే డిజిటల్ కాలిబర్ మీటర్లు, వంటి అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా ఇబ్బందికి మంచి శిక్షణ ఇచ్చినందుకు కలెక్టర్, యంత్రాంగాన్ని అభినందించారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన వడ్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లయి అధికారి విశ్వనాథ్, రైస్ మిల్ అసోసి యేషన్ సభ్యులు , మిల్లర్లు పాల్గొన్నారు.

రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

మదనా పురం, నవంబర్ 13 : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వీ.ఎస్.ఎన్.వీ.ప్రసాద్ పేర్కొన్నారు. మదనా పురం, కొత్తకోట మండలాల్లో ఐకేపీ, పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి బుధవారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఇప్పటి వరకు కొను గోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశారా అని ఆరా తీయగా జమ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ధాన్యం అమ్మిన రైతుతో డైరెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో డబ్బులు వారి ఖాతాలో జమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, తాసీల్దార్ అబ్రహం లింకన్, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

అవసరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 13 : వచ్చే ఏడాది వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మంచి మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు అవసరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 ఏడాదిలో వనపర్తి జిల్లాలో 19.58లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ధారించినట్లు తెలిపారు. ప్రతి గ్రామం ముఖ ద్వారం, గ్రామ చివర రోడ్డుకు ఎత్తైన మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. అన్ని పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సెగ్రిగేషన్ షెడ్, ప్రభుత్వ భవనాలు, లే అవుట్ ప్లాట్లు, విద్యాలయాల్లో అవసరమైన మేరకు మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. మహాగని, శ్రీగంధం మొక్కలు రైతులకు ఉచితంగా ఇచ్చే విధంగా వాటిని నర్సరీల్లో పెంచాలన్నారు. వనపర్తి మున్సిపాలిటీలోనే లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఏకో పార్కులోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ద్వారా మూడు లక్షల మొక్కలు నర్సరీ ద్వారా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఏకో పార్కును సుందరంగా తీర్చిదిద్దాలి

వనపర్తి పట్టణంలోని ఏకో పార్కును సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ, అటవీ శాఖ భూ వివాదాలపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకో పార్కులో ప్రజలు సేద తీరేందుకు వ్యాయామం, ఉదయం నడకకు ఉప యోగపడే విధంగా మౌలిక సదుపాయాలతో పాటు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని అటవీ శాఖ అధికారిని సూచించారు. సైక్లింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోడు పట్టాల సమస్యలు ఉన్నాయా అని ఆరా తీయగా పోడు పట్టాలకు గతేడాది 3214 దరఖాస్తులు రాగా ఎఫ్‌ఆర్‌సీ ద్వారా 676 దరఖాస్తులు ఆమోదించి, జిల్లా కమిటీ నివేదించగా 322 దరఖాస్తులు జిల్లా కమిటీ ద్వారా ఆమోదించి 364 దరఖాస్తులు తిరస్కరించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మిగిలిన 2,565 ఎఫ్ ఆర్‌సీ ద్వారా తిరస్కరించినట్లు తెలిపారు. వనపర్తి మండలంలోని దత్తయాపల్లి నుంచి తండా వరకు , అంజనగిరి తండాకు సీసీ రోడ్డుకు అటవీ శాఖ అనుమతి లభించినట్లు తెలిపారు. కర్నెతండా, దత్తయాపల్లి , దొంటికుంటతండాల పరిధిలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి స్థలం విషయంలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

గ్రూపు-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

నవంబర్ 17,18 తేదీల్లో నిర్వహించే గ్రూపు-3 పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గ్రూపు-3 పరీక్షల నిర్వహణపై బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి కలెక్టర్లతో వీసీ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ వీసీలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8,312మంది అభ్యర్థులకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షలు ప్రశాంతంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం చేసి బాధ్యతలు అప్పగించామని, ప్రతి సెంటర్‌కు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినేషన్ సూపరింటెండెంట్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి, అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, డీపీవో సురేశ్, జెడ్పీ సీఈవో యాదయ్య , షెడ్యూల్డ్ తెగల సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, తాసీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకే కొనుగోలు

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో ధాన్యం కొను గోలు చేస్తామని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీసీ ద్వారా వరి కొనుగోలుపై , గ్రూపు 3 పరీక్షల నిర్వహణ, పత్తి కొనుగోలు, వైద్య శాఖ, సమగ్ర కుటుంబ సర్వేపై కలెక్టర్లు, ఎస్పీలతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూపు 3 పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా సజావుగా నిర్వహించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించిందని కలెక్టర్ తెలిపారు. ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా చూడాలని, కొనుగోలు కేంద్రాలను కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులు సందర్శించి కొనుగోలులో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించినట్లు చెప్పారు. బుధవారం సాయంత్రం వరకు వనపర్తి జిల్లాలో 55,089 కుటుంబాలు సర్వే పూర్తి యినట్లు కలెక్టర్ చెప్పారు. సమీక్షా సమావేశంలో ఎస్పీ రావుల గిరిధర్, సివిల్ సప్లయి అధికారి ప్రసాద్, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంక ట్ేశ్వర్లు, అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ ఉన్నారు.

యువత జీవితం నాశనం చేసుకోవద్దు

మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, నవంబర్ 13 : యువత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా తమకు ఇష్ట మైన రంగాల్లో రాణించాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పురుష డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలలో భారత ప్రభుత్వ యువజన సర్వీసుల, క్రీడల మంత్రిత్వ శాఖ వారి నెహ్రూ యువ కేంద్రం, మై భారత్, నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన డ్రగ్ నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై వివేకానంద చిత్రప టానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవి ష్యత్‌నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశాభివృద్ధి, భవిష్యత్ దెబ్బతినే ప్రమాదం ఉన్నదన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీరు అనుకున్న లక్ష్యాలను సాధించా లనుకుంటే నిబద్ధత, కఠోర సాధన చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా మీ కలలను సాధిం చుకోవచ్చని సూచించారు. యువతకి విద్య, ఉద్యోగ, ఉపాధిలో పోలీసులు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలను బానిస కాకూడదని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వనపర్తి అబ్కారీ సీఐ వెంకట్‌రెడ్డి, ఎన్‌వైకేఎస్ జిల్లా యువజన అధికారి కోటా నాయక్, ఎస్సై సునీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమా, అధ్యాపకులు ధాంసింగ్, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సునీత, రాఘవేంద్ర, నాగలక్ష్మి, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు అరవింద్, సభ్యులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

వనపర్తి టౌన్, నవంబర్ 13 : సమాజంలో ఉన్న ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రజిని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ తెలు గూడా ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు చట్టాలపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు, మహిళల కోసం ప్రత్యేక చట్టాలు రూపుదిద్దుకున్నాయని వీటిపై విస్తృత ప్రచారం జరగాలన్నారు. మహిళలు, పిల్లలు, మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, యువత చట్టాల విని యోగం తోనే మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. లోక్ అదాలత్‌లో సేవల విని యోగం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఏర్పాటు చేశామన్నారు. ఈ అవగాహన సదస్సులో లీగల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణయ్య, పాఠశాలల నిర్వాహకులు తిరుపతిరెడ్డి, నర్సింహ, శ్రావణి, రాధిక ఉన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

ఆత్మకూరు, నవంబర్ 13 : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్థానిక వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 51మంది రక్తదానం చేశారు. ఎస్సై వాకిటి నరేందర్, రామకృష్ణ మఠం ప్రతినిధి రాజమల్లేశం ముఖ్యఅతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్ దంపతులు, ఎం.వీ రామన్ పాఠశాల డైరెక్టర్ మొగిళి అన్సీ శ్రీధర్ గౌడ్ దంపతులు పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అంద జేశారు. శిబిరం నిర్వహణకు సహకరించిన ఆవోపా సంఘం, సూరంపల్లి నవీన్‌కుమార్, ప్రకాశ్, ఓరుగంటి కిశోర్, ప్రవీణ్‌కుమార్ తదితరులను సేవా సమితి ప్రతినిధులు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు దివాన్జీ ప్రభాకర్‌రావు, సంతోశ్‌కుమార్, లింగన్న, కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్‌రెడ్డి, అనిల్, బాలు, మల్లేశ్ పాల్గొన్నారు.

భారత్ మాల రోడ్డుపై జింక లభ్యం

అయిజ, నవంబర్ 13: పట్టణానికి సమీపంలోని భారత్ మాల రోడ్డుపై జింక లభించింది. బుధవారం పట్టణానికి సమీపంలోని రోడ్డుపై జింక అప స్మారక స్థితిలో కనిపించడంతో తూంకుంటకు చెందిన యువకులు శ్రీను, సురేశ్ జింకను పట్టుకొని అయిజ ఎస్సై విజయ్ భాస్కర్‌కు అందించారు. దీంతో ఎస్సై విజయ్ భాస్కర్ పశువైద్య సిబ్బందితో చికిత్స అందించి అట వీశాఖ సిబ్బందికి అందజేశారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 13: పురుగుల మందుతాగి వృద్ధుడు మృతి చెందిన ఘటన కోదం డాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం ప్రకారం.. ఎర్రవల్లి మండలం శాసనూలుకు చెందిన చిన్న ఈశ్వరయ్య (64) వ్యవ సాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఈశ్వరయ్య కొడుకు రవీంద్రాచారి గ్రామంలో స్నేహితుల వద్ద అప్పులు చేశాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈశ్వరయ మనస్తాపం చెంది మంగళవారం రాత్రి పురు గుమందుతాగాడు. గమనించిన కుటుంబసభ్యులు కర్నూలు దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందాడు. కొడుకు కొట్లయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మదనా పురం, నవంబర్ 13 : రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై మంజ